396) భైరవి

ప॥ చిత్తగించి రక్షించు శ్రీహరి నీవు। యిత్తల మానేరములు యెన్ని లేవయ్యా ॥

చ॥ అంగము యేడు జానలు ఆస కొండలపొడవు। యెంగిలిమేను ఆచార మెంతైనా గద్దు।
జంగి లింతే సంసారము సాధించేది లోకమెల్లా। అంగడిబడి జీవుని కలపు లేదయ్యా ॥

చ॥ మఱి నల్లెడునాలికె మాటలు గంపెడేసి। యెఱుక గొంచె మజ్ఞాన మెంచరాదు।
గుఱిలేనిది బదుకు కొలది లేని భోగము। వెఱవని జీవునికి వేసట లేదయ్యా ॥

చ॥ పట్టరానిది మనసు బయలువందిలి చేత। చుట్టుకొన్నది కర్మము వట్టిది గుట్టు।
యిట్టె అలిమేలుమంగ నేలే శ్రీవేంకటేశుడ। నెట్టన నీబంటు జీవునికి మితిలేదయ్యా ॥